
ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 269 | హైదరాబాద్ సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు : 4 | వెల రూ.6/-



## పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు రంగంలోకి అధికారులు

అమరావతి: కాకినాడ తీర ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతున్న పరిశ్రమలో తనిఖీలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2లో



## తెలుగు చిత్రసీమ కు అక్కినేని చేసిన సేవలు ప్రశంసనీయం :మోడీ

న్యూ ఢిల్లీ : భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 2లో



## అప్పన్న అలంకరణలు అపురూపం : గంటా శ్రీనివాసరావు

### -నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంవీపీ కాలనీ : దేశంలోనే వరాహ, నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి సింహాద్రినాథుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు.



## తొందరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ !

( చిత్తూరు) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పోస్టులు భర్తీ జరగలేదు. పార్టీ గెలుపు కోసం ఆరుగాలం కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు చకోర పక్షుల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు.

అధిష్టానం మాత్రం నేడు, రేపు అంటూ ఊరిస్తూనే ఉంది. దీంతో పార్టీ క్యాడర్ చాలా వరకు నిరాశకు గురవుతోంది. పార్టీ క్యాడర్ లో నూతన సంవత్సరం నూతన ఉత్సాహాన్ని నింపడానికి డిసెంబర్ 30 వ తేదీ లేదా సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవుల పంపిణీ ఉంటుందని విశ్వసనీయంగా తెలుసింది. 2లో

అమరావతి: పేర్ని నాని ఏ తప్పూ చేయకపోతే అజ్ఞాతానికి ఎందుకు వెళ్లారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ఆయనకు తెలియకుండా 7 వేల రేషన్ బియ్యం బస్తాలు ఎక్కడికి పోయాయని నిలదీశారు.



## ఇక పేర్ని నానికి నిద్రలేని రాత్రులే..



## రేషన్ బియ్యం మాయం కేసులో ఏ-2 అరెస్ట్

మాజీ మంత్రి పేర్ని నాని భార్య గోడౌన్‌లో 7,577 బస్తాల రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న మానస తేజను మచిలీపట్నం పోలీసులు అరెస్టు చేశారు. 2లో

## తొందరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ !

( చిత్తూరు) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పోస్టులు భర్తీ జరగలేదు. పార్టీ గెలుపు కోసం ఆరుగాలం కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు చకోర పక్షుల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు.

అధిష్టానం మాత్రం నేడు, రేపు అంటూ ఊరిస్తూనే ఉంది. దీంతో పార్టీ క్యాడర్ చాలా వరకు నిరాశకు గురవుతోంది. పార్టీ క్యాడర్ లో నూతన సంవత్సరం నూతన ఉత్సాహాన్ని నింపడానికి డిసెంబర్ 30 వ తేదీ లేదా సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవుల పంపిణీ ఉంటుందని విశ్వసనీయంగా తెలుసింది.

దాదాపు 60 రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్, డైరక్టర్ల పదవుల జాబితా సిద్ధం చేసినట్టు సమాచారం. ఇప్పటికే రెండు విడతలుగా 80 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించిన విషయం తెలిసిందే. అందులో కొన్నింటికి డైరెక్టర్ లను కూడ నియమించారు.

అలాగే మార్చిలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు పట్ల ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో టిడిపికి అధిక స్థానాలు దక్కే అవకాశాలు ఉన్నాయి. జనసేన, బిజెపి పార్టీలకు సముచిత స్థానాలు దక్కుతాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా నేతలు కొందరికి రాష్ట్రంలో కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

మాజీ ఎమ్మెల్యేలు సి కి బాబు, ఎ ఎస్ మనోహర్ లలో ఒకరికి ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అంటున్నారు. పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమరనాథ్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో కీలకమైన కార్పోరేషన్ పదవి ఇస్తారని అంటున్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ కూడా రాష్ట్ర పదవుల రేస్ లో ఉన్నారు.

ఈ జాబితాలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధులైన డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, డాక్టర్ సప్తగిరి ప్రసాద్ కు పదవులు ఖాయమైనట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇక జనసేన, బిజెపి నాయకులలో ఒకరిద్దరి రాష్ట్ర పదవులు దక్క వచ్చని సమాచారం. కొత్తగా భర్తీ కానున్న పదవులలో అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్, ప్రణాళికా సంఘం, నెడ్ క్యాప్ చైర్మన్ వంటి వాటికి తీవ్ర స్థాయిలో పోటీ ఉందని చెబుతున్నారు.

అలాగే బేవరేజెస్ కార్పొరేషన్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆప్కాబ్, బ్యూటిఫికేషన్ గ్రీనరీ అండ్ కార్పొరేషన్, డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్, షిప్ అండ్ గోట్ కార్పొరేషన్ పదవులు ఉన్నాయి. వాటితో పాటు స్కూల్ ఎడ్యుకేషన్, ఇన్ఫ్రా కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా కీలకంగా ఉందని తెలిసింది. వీటికి తోడుగా అనేక సామాజిక వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్లకు చైర్మన్ పదవులు కూడా భర్తీ చేయాల్సి ఉంది.

దీంతో ఈసారి వీలైనంతవరకూ పదవులు అన్నీ భర్తీ చేసి పార్టీ కోసం కష్టపడిన వారిని ప్రోత్సహించాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా ఏడు నెలల కాలం గడచిపోయింది. దాంతో ఆశావహులను వేచి చూసేలా ఉంచడం మంచిది కాదని భావించే ఈ పదవుల పందేరానికి తెర తీస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్ నెలాఖరు లేదా సంక్రాంతికి పదవుల పంపిణీ జరిగిపోతుందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

ఇదిలా ఉండగా జిల్లాలోని కాణిపాకం ఆలయం, బోయకొండ గంగమ్మ ఆలయ పాలక మండళ్ల చైర్మన్, సభ్యులను నియమిస్తారని తెలిసింది. అలాగే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇతర పదవుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు.

చిత్తూరు అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సి కె బాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ ఎం ఎల్ సి దొరబాబు పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కోదండయదవ్, కాజూరు బాలాజీ, వై వి.రాజేశ్వరి, చెరుకూరు వసంత కుమార్, గుడిపాలకు చెందిన బాలాజీ నాయుడు, యాదమరికి చెందిన ఆరని బాలాజీ, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

పూతలపట్టుకు చెందిన రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుష్పరాజ్ ఇటేవల చంద్రబాబును కలసి వచ్చారు. గుడిపాలకు చెందిన పీటర్, మాజీ ఎం ఎల్ ఏ గాంధీ, పుత్తూరుకు చెందిన గ్యాస్ రవికుమార్ కూడా పదవి ఆశిస్తున్నారు. బిజెపి నుండి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి, బిసి నేత అట్లూరి శ్రీనివాసులు కూడా రేసులో ఉన్నారు.

పుంగనూరు నియోజక వర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో తలబడి ఓడిపోయిన చల్లా రామచంద్రా రెడ్డికి పదవి వచ్చే అవకాశం ఉందని తెలిసింది. జి. డి నెల్లూరు నియోజక వర్గం నుంచి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డితో పాటు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, తెలుగు మహిళ అధ్యక్షురాలు అరుణలకు పదవీ యోగం ఉందంటున్నారు. నగరి నియోజకవర్గంలో మాధవ నాయుడు, పోతుగుంట విజయబాబు పదవులను ఆశిస్తున్నారు.

అయితే అక్కడ సిద్దార్థ విద్యాసంస్థలు అధిపతి అశోక్ రాజుకు బిజెపి కోటాలో పదవి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. నాయకులు అందరు చైర్మన్ పోస్టులపై దృష్టిని పెట్టారు. ఎం ఎల్ ఏ, ఎంపి సిఫారసు లేఖలను జత చేశారు. తనకు పదవి తప్పదని అందరు నాయకులు ధిమాతో ఉన్నారు. నూతన సంవత్సరం ఎవరికీ పదవులను మోసుకు వస్తుందో, ఎవరిని నిరాశకు గురిచేస్తుందో కాలమే నిర్ణయించాలి.

## అప్పన్న అలంకరణలు అపురూపం : గంటా శ్రీనివాసరావు



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంవీపీ కాలనీ :

దేశంలోనే వరాహ, నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి సింహాద్రినాధుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు.

సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రూపొందించిన అప్పన్న అలంకరణలతో కూడిన 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఎంవీపీ కాలనీ లోని అయన నివాసంలో గంటా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎంతో మహిమ గల సింహాద్రి నాధుడును దర్శించుకోవడం ఎంతో శుభకరము అన్నారు. ఏటా నిర్వహించే పలు ఉత్సవాల్లో అప్పన్న స్వామికి చేసే అలంకరణలు ఎంతో అపురూపమన్నారు%ొ% ఆయా అలంకరణలతో ప్రత్యేకంగా క్యాలెండర్ రూపొందించి ముద్రించడం వాటిని భక్తులు కు అందించడం అభినందనీయమన్నారు.

ఈ క్యాలెండర్ భక్తులకు కనువిందు చేస్తుందని, ప్రతీ ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుందని గంటా ఆకాంక్ష వ్యక్తము చేసారు.సింహాద్రి నాధుడు అలంకరణలతో రూపకల్పన చేసిన క్యాలెండర్ ను నిషితముగా పరిశీలించిన గంటా ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబుని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళా ఆసుపత్రి అధినేత,డాక్టర్ పివి రమణమూర్తి,పుష్కర గణేష్,డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కాపు సామాజిక వర్గం నాయకులు తోట దుర్గారావు. విశ్వ తదితరులంతా పాల్గొన్నారు.

## సీతారామన్‌కు :బడ్జెట్ సూచనలు

ప్రముఖ పరిశ్రమల సమాఖ్య కేంద్ర బడ్జెట్ 2025-26 ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా తక్కువ ఆదాయ స్థాయిలో వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని కోరింది.

ఇంధన ధరలు ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేయడంతో పాటు, గృహ ఖర్చులలో గణనీయమైన వాటాను కలిగి ఉన్నాయనీ, అందువల్ల సుంకం తగ్గించడం కీలకమని పేర్కొంది.

ఇంధనంపై విధించే ఎక్సైజ్ సుంకం పెట్రోల్ ధరలో 21 శాతం, డీజిల్ ధరలో 18 శాతం ఉంటుందని %జ××% తెలియజేసింది. మే 2022 నుండి అంతర్జాతీయ క్రూడ్ ధరలు 40 శాతం తగ్గినా, ఎక్సైజ్ సుంకాలు అనుగుణంగా సర్దుబాటు చేయలేదని విమర్శించింది. ఈ సుంకాల తగ్గింపుతో ద్రవ్యోల్బణం తగ్గడం, వినియోగదారులకు ఎక్కువ ఆదాయం లభించడం జరుగుతుందని చెప్పింది.

డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ వ్యాఖ్యానిస్తూ, “దేశీయ వినియోగం భారత వృద్ధి కథనానికి కీలకం. అయితే ద్రవ్యోల్బణం కొనుగోలు శక్తిని తగ్గిస్తోంది. ప్రభుత్వం జోక్యం చేసుకొని వినియోగదారులకు ఆదాయాన్ని పెంచడం, ఆర్థిక వృద్ధిని కొనసాగించడంపై దృష్టి పెట్టాలి” అని సూచించారు.

సీతారామన్ కు : బడ్జెట్ సూచనలు

తక్కువ ఆదాయ గృహాలకు మద్దతుగా : పథకం కింద వార్షిక చెల్లింపులను రూ.6,000 నుండి రూ.8,000కి పెంచాలని సిఫార్సు చేశారు. అలాగే, : మరియు :పథకాల కింద యూనిట్ ఖర్చులను కూడా సవరించాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామీణ ప్రాంతాల పునరుద్ధరణ కోసం వినియోగ వోచర్‌లను ప్రవేశపెట్టాలని, ఇవి నిర్దిష్ట వస్తువుల మరియు సేవల వినియోగాన్ని ప్రోత్సహిస్తాయని చెప్పారు.

వ్యక్తిగత ఆదాయపన్ను రేట్లను తగ్గించడం ద్వారా మధ్య మరియు తక్కువ ఆదాయ వర్గాల కొనుగోలు శక్తిని పెంచవచ్చని పేర్కొంది. ముఖ్యంగా సంవత్సరానికి రూ.20 లక్షల వరకు ఆదాయానికి పన్ను రేట్లను తగ్గించాలని ప్రతిపాదించింది.

బ్యాంక్ డిపాజిట్ల వృద్ధిని పెంచడానికి, వడ్డీ ఆదాయానికి తక్కువ పన్ను రేటును అమలు చేయాలని, ఫిక్స్‌డ్ డిపాజిట్ల లాక్-ఇన్ కాలాన్ని ఐదు సంవత్సరాల నుండి మూడేళ్లకు తగ్గించాలని సూచించింది.

బడ్జెట్ సూచనల్లో దృష్టి పెట్టిన కీలక అంశాలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా వినియోగాన్ని ప్రోత్సహించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం మరియు పన్ను సంస్కరణలను చేపట్టడం.

## తెలుగు చిత్రసీమ కు అక్కినేని చేసిన సేవలు ప్రశంసనీయం :మోడీ

న్యూ ఢిల్లీ : భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ‘మన్ కీ బాత్’ తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు.

ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు.

%దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు

బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

## పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.. రంగంలోకి అధికారులు

అమరావతి: కాకినాడ తీర ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతున్న పరిశ్రమలో తనిఖీలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాకినాడలోని యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవహారంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెదజల్లుతోందని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు విడుదల విషయంపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) చైర్మన్ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శంకరరావుతో ఫోన్లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టంచేశారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వస్తున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

యూనివర్సల్ బయో ఫ్యుయల్ కంపెనీపై కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో తనిఖీలు చేయాలని కాకినాడ పీసీబీ అధికారులకు ఆదేశించారు. ఈనెల 21న చేపట్టిన తనిఖీల్లో ముడిపదార్థాల కింద వాడే పాం ఫ్యాటీ యాసిడ్‌లో కల్తీ చేసినట్లు నిర్ధారణ చేశారు. ముడి సరుకు ధరలు పెరగడంతో కల్తీ రసాయనం వాడినట్లు పీసీబీ అధికారులు తేల్చారు. ఈనెల 24న ఫ్యాక్టరీని అధికారులు మూసివేశారు. త్వరలో సమగ్ర స్థాయిలో విచారణ చేపడతామని పీసీబీ అధికారులు తెలిపారు.

ఆ తాబేళ్ల మరణంపై విచారణ చేపట్టాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణంపై విచారణ చేపట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ బీచ్ రోడ్, ఏపీఐఐసీ, వాకలపూడి ప్రాంతాల్లో అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లు అత్యధిక సంఖ్యలో మరణిస్తున్నాయని చెప్పారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణానికి కారణాలపై విచారణ జరిపి ఇందుకు కారణం అవుతున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ చిరంజీవి చౌదరికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఇక పేర్ని నానికి అన్నీ నిద్రలేని రాత్రులే: మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: పేర్ని నాని ఏ తప్పూ చేయకపోతే అజ్ఞాతానికి ఎందుకు వెళ్లారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ఆయనకు తెలియకుండా 7 వేల రేషన్ బియ్యం బస్తాలు ఎక్కడికి పోయాయని నిలదీశారు. ప్రాథమిక విచారణ పూర్తి చేశామని, లోతైన దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. ఇక పేర్ని నానికి అన్నీ నిద్రలేని రాత్రులేనని, సూత్రధారి, పాత్రధారి అన్నీ ఆయనేనని విమర్శించారు. సానుభూతి కోసం భార్య పేరును వాడుకుంటున్నారని ఫైరయ్యారు.

## రేషన్ బియ్యం మాయం కేసులో ఏ-2 అరెస్ట్ !



మాజీ మంత్రి పేర్ని నాని భార్య గోడౌన్‌లో 7,577 బస్తాల రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న మానస తేజను మచిలీపట్నం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో మానస తేజ ఇచ్చిన వాంగ్మూలం చాలా కీలకం కానుందని పోలీసులు తెలిపారు. అతని వాంగ్మూలం ఆధారంగా మరికొందరిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది.

ఇదే కేసులో పేర్ని నాని భార్య జయసుద ఈ కేసులో నాని భార్య జయసుధ ఏ-1 గా ఉన్నారు. కాగా, జయసుధ, కుమారుడు కిట్టును విచారించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వీరిద్దరూ అజ్ఞాతంలో ఉండగా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఆమె ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టు రేపు తీర్పు వెలువరించనుంది.

## అంగరంగ వైభవంగా జరుగుచున్న ధనుర్మాస వ్రత మహోత్సవాలు....

బాపూజీ విద్యాలయంలో కోలాహలంగా భజనలు, కూచిపూడి నృత్యాలు ....

త్రిదండి శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు

ఆత్మకూరు...!:

బాపూజీ విద్యాలయంలో త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆదివారం నాటికి 14 వ రోజు చేరుకున్నాయి. ప్రత్యేకించి చిన్న జీయర్ స్వామి భక్తులకు ప్రవచనములను చెప్పడం జరిగింది. అదేవిధంగా విజయనగరం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భక్తులు కోలాహలంగా గోదాదేవికి దీక్షాపరులు, 500 మందితో భక్తులు సారె సమర్పించారు. ఈ సందర్భంగా భజనలతో, కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. భక్తులకు చిన్న జీయర్ స్వామి



ప్రసాదాలను అందజేశారు. బాపూజీ విద్యాలయమంతా జైశ్రీరామ్ , జైశ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించింది. ఈ ధనుర్మాస వ్రత మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను బాపూజీ విద్యాలయం అధినేత యర్రాకుల తులసీరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.

# నారీ మొగించినది విజయ భేరి

**నంద్యాల డిసెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్) :**



దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్యర్యంలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రదానోపాధ్యాయురాలు . మాధవీ లత ఎంపికయ్యారు 2025 జనవరి 5న జరిగే సావిత్రి భాయి పూలే జయంతి సందర్బంగా ఆమె పేరుతో ఈ జాతీయ ప్రతిభా అవార్డు ఇవ్వనున్నారు ఆరోజు గుంటూరు లో ఏర్పాటు చేసే సభలో ఎమ్మెల్సీ కె. ఎస్ లక్ష్మణ రావు తదితర పెద్దల చేతుల మీదగా ఇవ్వనున్నట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య తెలిపారు

**ఉత్తమ ప్రతిభావంతురాలు:-**

నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయురాలుగా 20 సంవత్సరాలుగా పని చేస్తూ ఉత్తమ నాణ్యత ఆధునికత తో కూడిన విద్యావిధానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు బచ్ పన్ ఆక్టివిటీ అనే సరికొత్త సృజనాత్మకతో కూడిన విద్యను మొదటి సారిగా ప్రారంభించి, కొనసాగిస్తూ, సాధారణ ప్రతిభకల్గిన విద్యార్థులు సైతం మొదటి ర్యాంకులు తెచ్చేలాగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె చేస్తున్న నిర్విరామ కృషిని, సేవలను, క నబరచిన అంకితభావాన్ని, స్ఫూర్తిని గుర్తించిన దక్షిణాది ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల ఆర్గనైజేషన్ నిర్వాహకులు వీరిని గౌరవించి సావిత్రి భాయి పూలే జేతీయ ప్రతిభ అవార్డును ఇవ్వనున్నారు.

## శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష పూజలు..!



**పాణ్యం ఎస్.కొత్తూరు. డిసెంబర్ 29. ప్రజా రిపబ్లిక్ న్యూస్.**

పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా రాహు కేతు పూజలు, సంతానం లేని వారు, కళ్యాణం కాని వారు, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నవారు 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## సీరియల్స్ ద్వారా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు



మహానంది, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్)

నటన ద్వారా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ప్రముఖ టీవీ సీరియల్ నటుడు సెల్వరాజ్ తెలిపారు. ఆదివారం శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం మహానందికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొగలిరేకులు, చక్రవాకం సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు లభించిందని అన్నారు.

## అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి

# నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్య





**-రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృత సోదాలు**

**-సరైన ధ్రువపత్రాలు లేని 35 మోటార్ సైకిళ్ళు మరియు 5 లీటర్ల నాటు సారాయి స్వాధీనం**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేటి తెల్లవారుజామున నంద్యాల వన్ టౌన్,కొలిమిగుండ్ల, జూపాడుబంగ్లా,నందివర్గం మొదలగు పోలీసు స్టేషన్ ల పరిదులలో స్థానిక పోలీసు అధికారులు వారి సిబ్బంది, క్యూఆర్‌టి సిబ్బంది, బృందాలుగా ఏర్పడి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సదరు ఏరియా నందు నేర చరిత్ర గలవారు, అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 35 మోటార్ సైకిళ్ళతో పాటు 05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాలు,రోడ్డు ప్రమాదాలు మొదలగువాటిపై అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి గొడవలు,అల్లర్లు జరగకుండా ఐక్యమత్యంతో జీవించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు మరియు కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్

# పరిధిలో కార్డెన్సర్చ్ ఆపరేషన్ నిర్వహణ





**-మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**

**-30 మంది మైనర్లకు వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో కౌన్సిలింగ్ మరియు జరిమాన**

**-భవిష్యత్తులో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిక**

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

**నంద్యాల క్రైం, డిసెంబర్ 29, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో ఆదివారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది మైనర్‌లు మోటార్ వాహన చట్టన్ని ఉల్లంఘించి వాహనాలు నడుపుచుండగా వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన మరియు తక్కువ వయస్సు ఉన్న వారందరినీ, వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కు పిలిపించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మైనర్‌లను డ్రైవింగ్ చేయడానికి అనుమతించడం వల్ల కలిగే తీవ్ర పరిణామాల గురించి మైనర్లు, వారి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా కౌన్సెలింగ్ ఇచ్చారు.రోడ్డు ప్రమాదాలు జరగడం వలన కలిగే ప్రాణనష్టం మరియు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కుల గురించి వారికి తెలియజేయబడింది. ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి ఉండటం, ప్రజలు సురక్షితం కాని పద్ధతుల్లో డ్రైవింగ్ చేయకుండా చూసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు జరగకుండా తమ పిల్లలను పర్యవేక్షించడం, మార్గనిర్దేశం చేయడం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎంవి చట్టంలోని నిబంధనల ప్రకారం ఉల్లంఘించిన వారందరికీ జరిమాన విధించడం జరిగింది.మరలా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ విధంగా అవగాహన కల్పించడం ద్వారా రహదారి భద్రతను ప్రోత్సహించడం,రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్ఠం జరుగకుండా ఉండేందుకు తోడ్పడుతుందని తద్వారా సురక్షితమైన ట్రాఫిక్ వాతావరణానికి దోహదపడుతుంది ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అభిప్రాయపడ్డారు.

## మంత్రి ఫరూక్ నిరాడంబరత

# పూలదండలు, బొకేలు, శాలువలు తేవద్దు

**-విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని తీసుకురండి**

**-నూతన సంవత్సర స్వాగతానికి పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్**

**అమరావతి డిసెంబర్29( రిపబ్లిక్ న్యూస్) :**



రాష్ట్రంలో హంగు ఆర్భాటాలు లేకుండా నిరాడంబర తత్వంతో రాజకీయాల్లో ఉన్న అతి కొద్ది మందిలో ముందు వరసలో ఉండే నాయకుడు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో వివిధ మంత్రి పదవులు, శాసన మండలి చైర్మన్ గా ఉన్న సమయంలో కూడా తనకు 2o2 గన్ మెన్ల భద్రత అవసరం లేదని వెనక్కి పంపిన ప్రజా ప్రతినిధిగా, పోలీసు ఉన్నతాధికారుల విధి నిర్వహణ ఒత్తిడి మేరకు కేవలం ఒక్క గన్ మెన్ చాలు అ%శీ%టూ నిరాడంబరత చాటుకున్న వ్యక్తిగా ఎన్ఎండి ఫరూక్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలోనే 2025 ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకల స్వాగతానికి తన వద్దకు వచ్చే నాయకులు, అనుచరులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగానికి నిరాడంబరత్వం తో కూడిన ఫరూక్ ఇచ్చిన ఓ పిలుపు ఆకర్షిస్తోంది. కొత్త సంవత్సరం సందర్భంగా నంద్యాలలో మంత్రి క్యాంపు కార్యాలయానికి వద్దకు వచ్చి తనకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చేవారంతా ఖర్చుతో కూడుకున్న పూలదండలు, బొకేలు, ఖరీదైన స్వీట్లు, పండ్లు, శాలువలు తీసుకురావద్దని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. వీటిల్లో ఏ ఒక్కటి,రెండు తెచ్చినా రూ. 500 నుంచి రూ. 1000 కి మించి ఒక్కొక్కరికి ఖర్చు అవుతుందని, కేవలం నిమిషాల వ్యవధిలో దండలు బొకేలు ఇలాంటివన్నీ నేలపాలు కావడం, ఖర్చు వృధా తప్ప, ఎలాంటి ఉపయోగము లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పూలదండలు, బొకేలు లాంటి వాటిని తన వద్దకు తేవద్దని అందుకు ప్రతిగా తెచ్చే స్థోమత కలిగిన వారంతా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్లు, స్కెచ్ పెన్నుల సెట్లు, పెన్సిల్లు, రబ్బర్లు లాంటివి డజన్లు డజన్లు గా సెట్లుగా తీసుకువస్తే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక స్థోమత కలిగిన వారు కంప్యూటర్లు అందజేస్తే పేద విద్యార్థులకు అండగా నిలిచిన వారవుతారని, కొత్త సంవత్సరం వేళ దుబారా ఖర్చులకు పోరాదని మంత్రి ఫరూక్ సూచించారు. జనవరి 1న టపాసులు పూర్తిగా నిషేధం జనవరి 1న నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్ థియేటర్ వద్ద టపాకాయలు కాల్చవద్దని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుచరులకు సూచించారు. భారత మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం వారం రోజులపాటు సంతాపదినాల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త సంవత్సరం మొదటి రోజున క్యాంపు కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చడం, కేకులు కట్ చేసే కార్యక్రమాలు, పూలదండలు శాలువాలు తో సన్మానాలు పూర్తిగా చేయరాదని నిర్ణయించారు.

# రామకృష్ణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ 20 24 నిర్వహణ.ముఖ్యఅతిథి ఎంపీ బైరెడ్డి శబరి.

నంద్యాల 29 డిసెంబర్ రిపబ్లిక్ న్యూస్

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు ఆదివారం నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర కర్నూలు నంద్యాల డిస్ట్రిక్ట్ వారు యువ ఉత్సవ్ -2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి గారు, కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి, కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్రం నిర్వాహకులు, కళాశాల కార్యక్రమ నిర్వాహకులు, శ్రావణి కుమారి, లలిత సరస్వతీ, కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందుగా ఈ కార్యక్రమాన్ని స్వాగత నృత్యంతో అతిధులను స్వాగతించి జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనాటి కార్యక్రమానికి విచ్చేసిన మన నంద్యాల ఎంపీ అయిన డాక్టర్ బైరెడ్డి శబరి కి, వేదిక పైన ఉన్న అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనాటి యువతను ప్రోత్సహించడానికి ఒక యువనేత ఇక్కడికి రావడం ఎంతో ఆనందకరమైన విషయం. చాలా చిన్న వయసులోనే మన నంద్యాల జిల్లాకు ఎంపీగా ఎన్నికవ్వడం ఎంతో గర్వకారణమైన విషయం, బైరెడ్డి శబరి మాత్రమే కాకుండా వారి తండ్రి కూడా ఒక రాజకీయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి, అలాగే వారి తల్లి కూడా ఎంతో విద్య పైన పరిజ్ఞానం, ఆలోచనలు కలిగిన వ్యక్తి, వారి తల్లి విద్యపై ఎంతో జ్ఞానం కలిగిన వ్యక్తి, వారు గోల్డ్ మెడల్ కూడా సాధించారు అన్నారు. అలాగే వాళ్ళ కుటుంబంలో రాజకీయ పరిజ్ఞానం, విద్యా జ్ఞానం కలిగిన వ్యక్తులు ఎందరో ఉండడం, అటువంటి కుటుంబంలో నుండి శబరి ఎంపీగా మన జిల్లాకు ఎన్నికవ్వడం ఎంతో గొప్ప విషయం. ఈ నాటి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విజన్ 2047, మన భారతదేశాన్ని 2047వ సంవత్సరానికి గొప్ప స్థానంలో ఉంచడం, అది కేవలం యువత వల్లే జరుగుతుంది. ఈ యూత్ ఉత్సవ్ థీమ్ థి పంచ్ ప్రాన్ ఆఫ్ అమృత్ కాల్ , గోల్ ఆఫ్ డెవలప్ ఇండియా, ఇది కేవలం యువత వలన జరుగుతుంది , యువత దేశానికి మార్గదర్శకం మీరు మన దేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ, విదేశీ సాంప్రదాయాలు కాకుండా మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ, మనలో మనం



ఐక్యంగా ఉంటూ కులమత బేధం లేకుండా కలిసికట్టుగా ఉండాలి ఇవన్నీ పాటిస్తేనే మన దేశాన్ని మనం కాపాడుకుంటూ అన్ని దేశాల కంటే గొప్ప స్థాయిలో ఉండగలం అని తెలిపారు.

ముఖ్యఅతిథి డాక్టర్ బైరెడ్డి శబరి (మెంబర్ ఆఫ్ పార్లమెంట్, నంద్యాల) మాట్లాడుతూ ఈనాటి కాలంలో మనం ఎక్కువగా విద్యను అందించే విద్యాసంస్థలని చూస్తూ ఉంటాం కానీ ఇక్కడ విలువలతో కూడిన విద్యను అందించే విద్యాసంస్థను కేవలం శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలను చూడగలం. ఈనాటి కార్యక్రమాన్ని విజన్ 2047 కోసం ఏర్పాటు చేయడం జరిగింది. 2047 నాటికి మన దేశం అన్నింటికంటే గొప్ప స్థానంలో గొప్ప దేశంగా ఉండడం కోసం ఈ కార్యక్రమం, ప్రపంచంలో అన్నింటికంటే గొప్ప దేశం మన భారతదేశం ఇక్కడ ఎన్నో మతాలవారు కలిసి మెలిసి ఉండడం మరియు ఎటువంటి భేదత్వాలు లేకుండా ఉండడం, ఐక్యతగా ఉండడం అలాగే సంస్కృతి సాంప్రదాయాలను పాటించడం కేవలం మనదేశంలో మాత్రమే చూడగలం. నేను ఈ స్థాయిలో ఉన్నందుకు కారణం మా నాన్న, మా కుటుంబం అలాగే అందరికంటే ముఖ్య కారణం మా అమ్మ. ఇందాక రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా అమ్మ గురించి కూడా చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది, అందరూ మా నాన్న గురించి మా కుటుంబం గురించి మాట్లాడుతారు కానీ మా అమ్మ గురించి ఇక్కడ ఈ వేదిక పైన మాట్లాడటం నాకు చాలా ఆనందంగా అనిపించింది, నేను ఈ స్థాయిలో ఉండడానికి మా నాన్న కారణం కావచ్చు కానీ నేను ఈ భూమి మీదకు రావడానికి కారణం మా అమ్మ. మన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ నాయకత్వంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కువగా యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారు, యువతను ముందుకు తీసుకు రావడానికి ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు అటువంటి ఒక ఏర్పాటు ఈ కార్యక్రమం, యువతను ఎక్కువగా ప్రోత్సహించడానికి ముఖ్య కారణం యువత రేపటి దేశ భవిష్యత్తు వీరి చేతుల్లోనే మన దేశ అభివృద్ధి ఉంది.వీరు తలచుకుంటే ఏదైనా చేయగలరు, సాధించగలరు . నేను రాజకీయనాయకులు కాక ముందు ఒక డాక్టర్ నీ . ఒక డాక్టర్ గా నేను చూసింది ఎక్కువగా క్యాన్సర్ బాధితులని, క్యాన్సర్ అనేది ట్రీట్మెంట్ చేపించుకుంటే తగ్గిపోతుంది కానీ చాలా మంది పల్లెటూర్లలో అంతగా పట్టించుకోకుండా వదిలేస్తున్నారు, కారణం డబ్బు సమస్య వల్ల ఇటువంటివి ఎన్నో చూసి నేను రాజకీయాలలోకి రావడం జరిగింది. నేను మా కుటుంబం నుంచి నాలుగవ తరం రాజకీయాల్లోకి, కానీ రాజకీయాల్లోకి రావడానికి కేవలం బ్యాక్ గ్రౌండ్ ఉంటే



సరిపోదు, వచ్చి నేను నా నాయకత్వాన్ని చక్కగా నిర్వహిస్తాను. ఈ విజన్ 2047 అనేది యువత వల్లే జరుగుతుంది అది ముందుగా మన నంద్యాల లోనే జరగాలి అని కోరుకుంటున్నాను, ఇప్పటి యువత ఎక్కువగా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మనం ఏదైనా సాధించడానికి ఉన్న ఏకైక మార్గం విద్య, విద్య వల్ల ఎన్నో మార్పులు చేయొచ్చు, విద్య నుండి ఏమి సాధించాలి అన్న సాధించగలం అందువల్ల మీరు కూడా బాగా చదువుకొని మంచి స్థానాల్లో ఉండి మన దేశ భవిష్యత్తుకు, మరియు మన దేశం గొప్ప స్థానంలో ఉండడానికి పాటుపడాలి అని కోరుకుంటున్నాను అన్నారు. చివరగా ఈ కార్యక్రమం యువ ఉత్సవ్ 2024 ది థీమ్ ఆఫ్ ద పంచ్ ప్రాన్ ఆఫ్ అమృత్ కాల్ గోల్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా పై నిర్వహించిన పోటీ కార్యక్రమాలు అయిన ఎలాక్యూషన్, సైన్స్ మేళా, యంగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్, యంగ్ రైటర్ కాంటెస్ట్, కల్చరల్స్ పోటీలను నిర్వహించారు . విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం బహుమతుల పంపిణీ చేయడం జరిగింది.

చివరగా ఈ కార్యక్రమములో ముఖ్య అతిథి నంద్యాల ఎంపీ అయిన డాక్టర్ బైరెడ్డి శబరి తో పాటు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులను శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ చేతులమీదుగా సన్మానించడం జరిగింది. జాతీయ గేయ ఆలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

## అంగరంగ వైభవంగా

# జరుగుచున్న ధనుర్మాస వ్రత మహోత్సవాలు....







బాపూజీ విద్యాలయంలో కోలాహలంగా భజనలు, కూచిపూడి నృత్యాలు త్రిదండి శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆత్మకూరు...!

బాపూజీ విద్యాలయంలో త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆదివారం నాటికి 14 వ రోజు చేరుకున్నాయి. ప్రత్యేకించి చిన్న జీయర్ స్వామి భక్తులకు ప్రవచనములను చెప్పడం జరిగింది. అదేవిధంగా విజయనగరం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భక్తులు కోలాహలంగా గోదాదేవికి దీక్షాపరులు, 500 మందితో భక్తులు సారె సమర్పించారు. ఈ సందర్భంగా భజనలతో, కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. భక్తులకు చిన్న జీయర్ స్వామి ప్రసాదాలను అందజేశారు.

బాపూజీ విద్యాలయమంతా జైశ్రీరామ్ , జైశ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించింది. ఈ ధనుర్మాస వ్రత మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను బాపూజీ విద్యాలయం అధినేత యర్రాకుల తులసీరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.